క్లుప్తంగా

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ : ఈనెల 16వ తేదీ వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ రైతు బంధు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏడీఏ నాగమణి తెలిపారు. శనివారం ఆమె పట్టణంలో స్థానికంగా మాట్లాడుతూ రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్‌లతో సంబంధిత ఏఈఓకు దరఖాస్తులు అందజేయాలన్నారు. రైతులు సకాలంలో దరఖాస్తుతో కూడిన జీరాక్స్‌లు ఇవ్వకపోతే ఈనెల 26 నుంచి రైతుబంధు డబ్బులు జమా కావని తెలిపారు.

బదిలీలు, పదోన్నతులు లేక ఇబ్బందులు

అడవిదేవులపల్లి : బదిలీలు, పదోన్నతులు లేక టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పసుల కాశీయాదవ్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు ప్రధాన భూమికను పోషించారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయుల సమస్యలను మరిచిపోవడం దురదృష్టకరమన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు అంబటి శ్రీను, కపూర తదితరులున్నారు.

టీఎస్‌సీఈఆర్‌టీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కొండమల్లేపల్లి : పదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్య పుస్తకంలో రాజ్యాంగ పీఠికలోని సోషలిస్ట్, సెక్యులర్ పదాలను తొలగించి తప్పుగా ముద్రించిన టీఎస్‌సీఈఆర్‌టీ (తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రమావత్ సేవానాయక్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఏడాది తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠ్య పుస్తకాల్లో సెక్యులర్, సోషలిస్ట్ పదాలను లేకుండా పీఠికను ముద్రించడం సరికాదని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగార్జునసాగర్ : బీసీ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 26నుంచి జూలై10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చిని తెలిపారు. ఎంపీసీలో 37, ఎంపీజీలో 40, బీజడ్‌సీలో 33, బీజడ్‌జీ 36, బీకాం(బీఏ)లో 33, బీఏ (ఈహెచ్‌పీ) లో 26 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

పెద్దవూర : రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నక్కల జానారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

కొండమల్లేపల్లి : ప్రస్తుత సమాజంలో మహిళలు, యువతులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో విద్యార్థినులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు బాలికలను చదువులో ప్రోత్సహించాలన్నారు. వ్యక్తిగతంగా, మానసికంగా బలపడాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీదేవి, సంస్థ ప్రతినిధులు అంకిత, శ్రావ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కులు అందజేస్తున్న వైస్ ఎంపీపీ

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లమల్ల అంజమ్మకు మంజూరైన రూ.39వేలు, వెలగబోయిన జానకమ్మకు మంజూరైన రూ.15వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో లబ్ధిదారులకు ఈ చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని ఎల్లయ్య, ఎల్లయ్య, భిక్షం, వెంకటయ్య, సైదులు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగయ్య, చంద్రయ్య, దాసు పాల్గొన్నారు.

రైతు బజారుకు పోయేదెలా?

- రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రైతు బజారు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు ఆక్రమించి రోడ్లపై విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో రైతు బజారుకు వెళ్లాలంటేనే ట్రాఫిక్ సమస్యతో జంకుతున్నారు. రైతు బజారు ఆర్టీసీ బస్టాండ్‌కు పక్కనే ఉండటంతో పట్టణంలోని ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు సైతం రైతు బజారుకు వస్తుంటారు. దీంతో నిత్యం రైతు బజారు కిటకిటలాడుతోంది.

రహదారులపైనే విక్రయాలు..

రైతు బజారులో రైతులకు, వ్యాపారులకు స్టాళ్లు ఏర్పాటు చేసినా.. కొంత మంది రైతు రోడ్డును ఆక్రమించుకుని విక్రయాలు కొనసాగిస్తున్నారు. రైతు బజారు ఎదురుగానే ఎన్‌టీఆర్ కాంప్లెక్స్ ఉండటం, ఆ కాంప్లెక్స్‌లో కిరాణా దుకాణాలు ఉండటంతో అన్ని రకాల నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయాలు సైతం ఒకే చోట దొరుకుతుండటంతో ఎక్కువగా ఈరోడ్డుకు రావడానికే ప్రజలు ఇష్టపడుతుంటారు. అయితే ఈ రోడ్డులో ఏర్పాటు చేసిన పలు డబ్బాల నిర్వాహకులు పక్కా నిర్మాణాలు చేపట్టి దుఖానాలు ఏర్పాటు చేసుకుని తమ సరుకులను రోడ్లుపై ఉంచుతున్నారు. రైతు బజారుకు వచ్చే వారు తమ ద్విచక్రవాహనాలను కూడా రోడ్లపై నిలపాల్సి వస్తుంది. దీంతో ఆ ప్రాంతంలో ట్రాపిక్ సమస్య తీవ్రమవుతోంది.



రైతు బజారు మూలమలుపు వద్ద నడి రోడ్డుపై పండ్ల విక్రయాలు

వాహనదారులకు ఇబ్బందులు

కాగా ఇదే రోడ్డుకు వెళ్లే దారిలో సాగర్‌రోడ్డుపై క్వింటాళ్ల కొద్ది పండ్ల డబ్బాలను రోడ్డుపై పెట్టి ఓ పండ్ల వ్యాపారి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాడు. పండ్లు రోడ్డుపైనే ఉండటంతో వాటిని కొనేందుకు వచ్చే వారు నడిరోడ్డుపై వాహనాలను నిలిపి విక్రయాలు చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. నిత్యం ట్రాఫిక్ పోలీసులు ఆ రోడ్డుగుండా తిరుగుతున్నా సదరు వ్యాపారి వారికి కనిపించడంలేదా? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డును ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఇబ్బంది పడుతున్న ద్విచక్రవాహనదారులు

ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి



రైతు బజారు వద్ద తరుచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న విషయం మా దృష్టిలో ఉంది. రోడ్లపై పలువురు వ్యాపారులు విక్రయాలు చేపట్టకుండా ప్రత్యేక మెబైల్ టీంలను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటాం. ఆర్టీసీ బస్టాండ్ మూడు గేట్ల వద్ద నుంచి రైతు బజారు వరకు కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– కోటేష్, ట్రాఫిక్ ఎస్ఐ, మిర్యాలగూడ

గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

త్రిపురారం : బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం జైవీర్‌రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య పాదయాత్ర త్రిపురారం మండలంలోని రాజేంద్రనగర్, అల్వాలపాడు, సత్యంపాడు తండా, వస్త్రాం తండా, మాటూర్ గ్రామ పంచాయతీల్లో మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అల్వాలపాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో ప్రతి తండాలో జానారెడ్డి వేసిన రోడ్లను కూడా బాగుచేయలేకపోయిందన్నారు. బీఆర్‌స్ పాలనలో తండాల్లో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాలకు వచ్చే బీఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, గుట్టు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, చందు నాయక్, పద్మ, చెదురుపల్లి నాగరాజు, చిన్న జానకయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుందూరు జైవీర్‌రెడ్డి

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దేవరకొండ : కౌశిక్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

దేవరకొండ : హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ కులస్తుడిని నిర్బంధించి పరుష పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ దేవరకొండ పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వరంయలో ఎమ్మెల్సీ ఫ్లెక్సీని శనివారం దహనం చేశారు. అనంతరం ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు రాసమల్ల నాగయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లపై దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డి శంకర్,శ్రీను, శ్రీను, జింకల మధు, శంకర్, రాంబాబు,రాము, తదితరులున్నారు.

మిర్యాలగూడ అర్బన్ : హుజూరాబాద్ జర్నలిస్టు అజయ్‌ను కిడ్నాప్ చేసి దాడి చేయడంతో పాటు దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ జర్నలిస్టుపై ఎమ్మెల్సీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు రామకృష్ణం రాజు, శివరామకృష్ణ, సురేశ్‌యాదవ్, రామరాజు, నవీన్, గోపి, నాగరాజు పాల్గొన్నారు.

పెద్దవూర : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్‌లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఈద వెంకటేష్ అన్నారు. శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

పెద్దవూర : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి ప్రతీ గ్రామానికి తాగు నీరు అందించాలన్నారు. ఈ యాసంగిలో మండలంలోని ఐదు గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1,35,122 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఏఓ సందీప్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 75 మంది రైతులకు 371.89 ఎకరాల్లో ఆయిల్ ఫాం మొక్కలను సరఫరా చేసినట్లు హార్టికల్చర్ అధికారి మురళి తెలిపారు. పెరటికోళ్ల యూనిట్లు అందుబాటులో ఉన్నట్లు ఒక యూనిట్ ధర రూ.1850లు ఉండగా, సబ్సిడీ రూ.1250లు పోను రైతు వాటాగా రూ.600లు డీడీ చెల్లించాలని పశువైద్యాధికారి చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జువ్వాజీ వెంకటేశం, వైస్ ఎంపీపీ గోన వివేక్‌రావు, ఎంపీడీఓ కూన్‌రెడ్డి విజయకుమారి, పీఆర్ ఏఈ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్‌కుమార్, ఎమ్మీవో బాలునాయక్, ఎంపీటీసీలు పులిమాల కృష్ణారావు, జ్యోతికృష్ణ, కత్తి మహాలక్ష్మీ, దేవసాని లక్ష్మమ్మ, సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, నరాల కొండయ్య, రావుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సైదులు

మిర్యాలగూడ టౌన్ : తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్(టీఎన్‌ఎస్‌ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన మచ్చ సైదులును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని సైదులు తెలిపారు.

వైఎస్సార్ విగ్రహాన్ని పునర్నిర్మించాలి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని వైఎస్సార్ చౌరస్తాలో (సాగర్ రోడ్) వైఎస్సార్ విగ్రహాన్ని పునర్నిర్మించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందజేశారు.

హాస్టల్ విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించాలని ధర్నా

మిర్యాలగూడ : వసతి గృహాల్లోని విద్యార్థులకు నోట్‌బుక్స్, కాస్మోటిక్స్ అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట బీసీ, మాలమహానాడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు తెరుచుకొని 15 రోజుల వుతున్నప్పటికీ నేటికీ నోట్‌బుక్స్, కాస్మోటిక్స్ అందించేదన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతిగృహాల్లో వసతులు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, మాల మాహానాడు విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేశ్, నాయకులు సందాల శంభయ్య, కోట చంద్రబాబు, సుజాత, లక్ష్మీ, శిరీష, శ్వేత, శ్రావణి, పద్మ, సంధ్య, రమా, అరుణ, నాగరాజు, శ్రీనివాస్, శ్రీరామ్, సైదయ్య, నాగయ్య, మనోహర్, మనోజ్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

డిండి: ఈనెల 26, 27, 28వ తేదీల్లో హైదరాబాద్‌లోని బోడుప్పల్‌ల్లో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు సురిగి వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి ఆట్లాడారు. విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు శివశంకర్,రాకేష్, చరణ్,మౌనిక,స్పందన,దుర్గ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

నిడమనూరు: మండలంలోని ముప్పారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని వారు కోరారు. స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మమ్మయ్య, కోటయ్య, వెంకటరమణ, హన్మయ్య, కోట్ల సైదులు, జగదీశ్, లింగయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర పథకాలు

నాగార్జునసాగర్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రబారీ ధర్మారావు తెలిపారు. బీజేపీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగార్జున సాగర్ నియోజకవర్గ సీనియర్ కార్యకర్తల సమావేశాన్ని శనివారం స్థానిక విజయవిహార్ అతిథిగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశంలో 80కోట్ల మందికి ఉచిత రేషన్ పంపిణీ, ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా రూ.3కోట్ల పేదలకు పక్కా ఇళ్లు, రూ.11.8కోట్ల గృహాలకు నల్లా నీటితో పాటు వందశాతం గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అలాగే అనేక పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు రిక్కల ఇంద్రసేనారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ప్రసాద్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ పానుగోతు రవికుమార్ నాయక్, సీనియర్ నాయకులు చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, వివిధ మోర్చాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్మారావు

రేపు ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

దేవరకొండ : ప్రభుత్వ పాఠశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పాఠశాలల బంద్‌కు సహకరించాలని ఆ సంఘం నాయకులు గోపిచంద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

కొండమల్లేపల్లి : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవా జిల్లా ఇన్‌చార్జ్ కొత్త అఖిల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

త్రిపురారం : గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పెద్దదేవులపల్లి సర్పంచ్ ఠాకూర్ బాలరాణి బాయి అన్నారు. శనివారం త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో పంచాయతీ నిధులు రూ.10లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అవసరమున్న పనులను గుర్తించి సత్వరమే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి రాము, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, గుండెబోయిన కోటేష్ యాదవ్, చందనబోయిన లక్ష్మయ్య, గుండెబోయిన రామయ్య, నాయిని సంతోష్ కుమార్, అంబటి చంద్ర శేఖర్, మునీర్, సైదులు, శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

మిర్యాలగూడ అర్బన్ : ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెంది కార్మికుడు వీరయ్య కుటుంబానికి తోటి కార్మికులు రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగయ్య, మట్టయ్య, నాగరాజు, వెంకటయ్య, సాయిలు, నగేష్, ప్రతాప్, పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థినికి నగదు అందజేస్తున్న రాంరెడ్డి

మాడుగులపల్లి : మండలంలోని ఇందుగుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ కబనర్చన విద్యార్థినులకు గ్రామానికి చెందిన ముదిరెడ్డి రాంరెడ్డి శనివారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. చింతపల్లి వెన్నెలకు రూ. 10 వేలు, పందిరి స్ఫూర్తి, బూర శ్రీజలకు రూ.5వేల చొప్పున అందజేశారు. ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. తన తండ్రి ముదిరెడ్డి లింగారెడ్డి స్మారకార్థం ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర కన్నయ్య, హెచ్‌ఎంలు కరుణాకర్‌రెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

హాలియా : ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించనున్న 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆసంఘం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్, పండు, చందు, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆకారపు నరేష్

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మిర్యాలగూడ : ఉపాధి హామ పనులకు వెళ్లి వడదెబ్బకు గురై మృతిచెందిన నందిపాటి జోజి కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలో జోజి కుటుంబాన్ని ఆయన పరామర్శించి అనంతరం జోజి చిత్ర పటానికి పూమాల వేసి నివాలర్పించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నీరుగార్చే కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, పిల్లుట్ల సైదులు, అప్పయ్య, మంగమ్మ, శరపరెడ్డి, నాగరాజు, సైదులు, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నారి ఐలయ్య

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : అనారోగ్య సమస్యతో బాధపడుతున్న పగిడిపాల లవయ్యకు వైద్య ఖర్చుల కోసం నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ సహకారంతో ఆ సంఘం మిర్యాలగూడ అధ్యక్షుడు నరసింహ రూ. 10వేల నగదును శనివారం అందజేశారు. లవయ్య ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని హెయిర్ కటింగ్ షాప్‌లో పనిచేస్తుండగా కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యాడని, నిరుపేద కావడంతో వైద్య ఖర్చుల కోసం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ, కృష్ణమూర్తి, విష్ణు, వీరయ్య, నరసింహ, సైదులు, పాండు, నాయిబ్రహ్మణ సంఘం పాల్గొన్నారు.

పెద్దవూర : మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న పెద్దవూర ఆరో వార్డు సభ్యుడు ఊరె మధుకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతబోయిన సతీశ్‌గౌడ్ శనివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఆ సంఘం మండల అధ్యక్షుడు కిలారి మురళీయాదవ్, నాయకులు మల్లిఖార్జున్, చిన్ని, శేఖర్, రంజాన్, రవిగౌడ్ పాల్గొన్నారు.

మద్దిమడుగు ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

దేవరకొండ : మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలిసి నాగర్‌కర్నూలు జిల్లా మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని శనివారం ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సహదేవుడు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడిగా గడ్డం శ్రీరాములు, అధ్యక్షునిగా వంగూరి రామయ్య, ఉపాధ్యక్షుడిగా గడ్డం నరసింహ, ప్రధాన కార్యదర్శిగా అన్నెపాక నరేశ్, సహాయ కార్యదర్శిగా కూర సైదయ్య, కోశాధికారిగా ఆంజనేయులును ఎన్నుకున్నారు.

బడిలోకి వెళ్లేదెలా?





అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ గేట్ వద్ద వర్షానికి చిత్తడిగా మారింది. దీంతో విద్యార్థులు బడిలోకి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. – అడవిదేవులపల్లి